# నీతిమంతుడు

రచన :
శ్రీ గోపాలరావు

,,ఏమిరా...వీరన్న...ఊర్లో సంగతులేమిట్రా...,, అడిగేడు రామయ్య పంతులు గడ్డాన్ని గొరిగించు కుంటు మంగలి వీరన్నను తన అలవాటు ప్రకారం—

,,ఏమున్నాయండి రామయ్యగారూ...అన్ని పాతవే కాని-మరి సూరయ్య పంతులుగారి ఎవ్వారం తమకు తెలిసిందాయండి...'' అన్నాడు వీరన్న కత్తిని చేతిలో నూరుతూ-

,,ఏమిటిరా... సూరయ్య పంతులా...అబ్బెబ్బే... నాకా సంగతేమి తెలియదురా....''

,,అదేమిటి రామయ్యగారు ... ఊరల్లా కోడై కూస్తుంటే మీరలా అంటారు-అయినా మనకెందుకు లెండి ఎవరెలా పోతే...''

,,ఒరే ..వీరన్న...అలా కాదురా ... అదేమిటో చెప్పు ...'' అన్నాడు రామయ్య పంతులు తెలుసుకో వాలన్న ఉత్సుకతకొద్ది-

,,అబ్బే-ఏమికాదండి - సూరయ్య పంతులుగారి మేనకోడలుంది కదండి...''

,,ఎవరురా...ఆ ఎర్రగ--బల్లగ-పొట్టిగ యుంటుంది ఆవిడేనా ?''

,,ఆ-ఆ-మరేనండి-ఆ నీలవేణమ్మగారు కరణంగా రబ్బాయి లేడండి ఆ పోకిల్లాగాడు...వాడితో పట్నానికి షికారు వెల్లేరు-సూరయ్య పంతులుగారు రాత్రికి రాత్రి పట్నానికి వెల్లి...గఫ్‌చిఫ్‌గా మేనకోడలును లాక్కొచ్చేరు యింటికి-చూచేరా ఆ బాబు తీరు ఎలా ఉందో-''

,,బుద్ధి గడ్డితిని అది పోతే...నీతిలేక ఈ వెధవ మళ్లీ ఎలా తీసుకొచ్చేడురా యింటికి దాన్ని...''

"అదేనండి-యిపుడు అందరు అనుకొనేదిని-సూరయ్య పంతులు కాబట్టి బుద్ధిలేక దాన్ని తిరిగి యింటికి తీసుకొచ్చి పెట్టుకున్నాడు కాని...అటువంటి ఛండాలపు పని చేసినందుకు మా జాతిలో అయితేనా కత్తి పట్టి నరికేమురండి...''

,,ఏ జాతి అయితే ఏమిటిరా...నీతి కావాలి.కాని-నీతిలేనికుక్క కాబట్టి ఆ సూరయ్యగాడు తిరిగి దాన్ని యింట్లో పెట్టుకున్నాడు కాని నీతియున్న వాడయితే అలా చేస్తాడటురా...'' అన్నాడు రామయ్యపంతులు-

,,బాగా చెప్పేరు...ఏదో మీరు నీతి వంతులు కాబట్టే అంత ధర్మంగా మాట్లాడేరు బాబు...'' అన్నాడు మంగలి వీరన్న-

*  *  *

"ఏమండీ-మొన్న పిఠాపురంనుంచి వచ్చిందే అమ్మాయికి సంబంధం-మరి దాని విషయము ఏదైన కబురు తేలిందా...'' అడిగింది సీతమ్మ భర్త రామయ్య పంతులను-

"ఆ విషయం గురించే యిందాక అవధాన్లు మాట్లాడేడు-పిల్లనేమో వారికి నచ్చేరుట-కట్నంక్రింద రెండు వేలు...వచ్చు బడులు క్రింద ఐదువందలు-అడిగినట్లు కూడా చేప్పేడు-''

,,ఏదో చూడండి-యింతకన్న మనము మాత్రం పెద్ద సంబంధము చేయగలమా-కుర్రవాడికి పెద్ద చదువు లేదనే మాటేకాని తక్కిన సంపద అంతా ఉంది మరి-''

,,వెధవ చదువు...ఉంటేమాత్రం ఒకడికి తల అమ్ముకోడానికే కదూ హాయిగా కాలమీద కాలు వేసుకు తినే స్వతంత్ర బ్రతుకిది-''

,,అమ్మాయిని కూడా పిలచి చెప్తే బాగుంటుంది ఈ విషయాన్ని-'' అంటు సీతమ్మ-,,ఏమేవ్-ప్రమీళా-మీ నాన్నగారు పిలుస్తున్నారు-ఒకమాటు యిలారా...'' అనే సరికి ప్రక్క గదినుండి ప్రమీళ అక్కడకు వచ్చి నిలబడింది.

,,ఏం-నాన్నా పిల్చేవట-,, అడిగింది ప్రమీళ-

,,ఏం లేదమ్మా-మొన్న పిఠాపురంనుంచి సంబంధము వచ్చిందికదూ-వారేమోనచ్చినట్లు కబురంపించేరు-యిక నీ ఉద్దేశంకూడా కొద్దిగా కనుక్కుందామని...''

,,ఏమిటీ-ఆ చదువు సంధ్యలులేని మృగాన్నా కటుకోడం అబ్బే మరి నా కిష్టంలేదు-''

,,చాల్లేవే నీమాటలు-ఎంత చదువుంటే మాత్రం ఎవరిని రక్షించడానికే...ఒకడికి గులాము అవడానికే కదూ-పాడి...పంట...హాయిగా కూర్చునితినే బ్రతు

కిది-చదువు లేకపోతేమాత్రం ఏమిటే వంక-యిటువంటి వంకలు పెట్టు కూర్చోకమరి'' కోపముకొద్దీ అన్నాడు రామయ్య-

,,అదేమిటి నాన్నా... పెండ్లి ఆడవలసినది నేను అయినపుడు ఎంచుకోడములో నాకు హక్కు ఉండం టూరా...? లేదంటూరా...'' అడిగింది ప్రమీళ.

,,ఊరుకోలే అమ్మాయి... నీతో అన్ని చిక్కులే-రాక రాక ఏదో సంబంధము వచ్చింది ఏదో దీన్ని స్థిరపర్చుకుందామన్న మాటలేదు-యిది లేదు అది లేదు అని వంకలు పెట్ట కూర్చుంటావు-చదువులేదనే మాటే కాని కుర్రవాడికేమే చుక్కలా ఉంటాడు-'' అంది ప్రక్కనున్న సీతమ్మ ఊరుకోలేక-

,,చుక్కలా ఏమిటే ఖర్మం-కేవళం చంద్రుడిలాగే ఉంటాడు అనుకోక-యింతకీ వాడి అందాన్ని నీవే మెచ్చుకోవాలమ్మా-నల్లగా...తుంబులా... అటువంటి మృగంతో నేను కాపురము చేయలేనమ్మా-'' అంది చిరాకుగా ప్రమీళ-

,,తుంబు...మృగం...బాగున్నాయే నీ మాటలు-కొద్దిగా పొట్టిగా యున్నాడంటే తుంబులా యున్నాడంటావు-కొద్దిగా పొడుగుగా యుంటే నొటిపిటలా ఉన్నాడంటావు-నీకో బాగా వచ్చిందే అవస్థ-అన్నింటికి అన్ని వంకలు పెట్టుకూర్చుంటే ఎలాగే మరి-'' అంది సీతమ్మ-

,,నాకు మాత్రం ఈ బంబంధము ఎంతమాత్రం యిష్టంలేదు-తర్వాత మీ యిష్టం-'' అంటు ప్రమీళ అక్కడనుంచి చరచర వెల్లిపోయింది-

,,దీని సలహాలు తీసుకూర్చుంటే మనమీ జన్మలో దీనికి పెండ్లిచేసినట్లే...'' అంటు రామయ్య పంతులు ఆమె పోయే దిక్కుగ చూస్తు ఉండిపోయేడు-

* * *

మధ్యాహ్నం మూడు గంటలవచ్చు. రామయ్య పంతులు పొలాలమీదకు వెల్లేడు. సీతమ్మ ఎక్కడికో పురాణ కాలక్షేపానికి వెల్లింది. ప్రమీళ ఒక్కర్తే హాలులో దిగులుగ...శూన్యంలోకి చూస్తు కూర్చుంది.

సమయములోనే పొరుగింటి రామారావు ప్రమీళ అంతరంగిక ప్రియుడు, ,,ఏం ప్రమీళ-అలాగున్నావ్-?'' అంటు వచ్చేడు-

అతన్ని చూచేసరిక్కి లేనినవ్వు పెదాలపైకి తెచ్చుకొని... ,,కూర్చో రామారావ్-,, అంటు ఎదురుగ యున్న కుర్చీ చూపించిం-.

రామారావు కుర్చీలో కూర్చుంటు-ఏం ప్రమీళ-అలాగున్నావు అంటు మల్లీ రెట్టించి అడిగేడు-

,,ఏంలేదు రామారావు.—ఈమధ్య పిఠాపురంనుంచి నాకోసం బంధము వచ్చిందని చెప్పేనుకదూ-యిందాక వారు దాని గురించి కబురు చేసేరు-'' అంది ప్రమీళ భారంగా-

,,ఓ-ఓ దానిగురించే నేమిటి యిందాక మీయింట్లో కేకలు-అయితే ఏమని కబురు చేసేరు మరి-'' అన్నాడు ఆత్రుతగ రామారావు.

,,ఏదో వారికి నచ్చిందట-యిక ఆలోచించి ముహూర్తాన్ని నిర్ణయించడములోనే యుంది-,, అంది ప్రమీళ.

,,ఓ-ఓ-అంతవరకు వచ్చిందన్నమాట వ్యవహారం-అయితే మరి ప్రమీళ-నీవు ఏమిటన్నావ్-?,,

,,కుర్రవాడికా చదువు సంధ్యలులేవు- యిక ఆకారమా పూరీ జగన్నాథస్వామే-ఏదో యింతో అంతో డబ్బున్నదని మా అమ్మ నాన్న కట్టబెట్టి బరువును దింపుకోవాలన్న ఆలోచన-అటువంటి మృగాన్ని నేను ఎలా కట్టుకోగలను చెప్పు రామారావ్-''

,,అయితే-నీకు యిష్టములేదని చెప్పివేసేవా...మరి-'' అడిగేడు రామారావు-

,,నేనుమాత్రం అలాగే చెప్పేను కాని...మరి మా నాన్న తీరు చూస్తే బలవంతముగానైన కట్టబెట్టేటట్లుంది-మరి నామనస్సు చెడ్డ ఆందోళనగా యుందోయ్ రామారావ్-,, అంది ప్రమీళ భాధగా-

,,బాగా వచ్చిందే అవస్థ పాపం-మన మధ్యజాతి సమస్యవచ్చి పడిందికాని లేకపోతే ఏ తగువు లేక పోను-ఏదో మనమే...'' అని జాలిగా అంటు... ,,అయితే ఏమిటి ఆలోచించేవ్ ప్రమీళ యింతకీ-'' అడిగేడు రామారావ్-

,,యిః ఏమిటుంది రామారావ్-నీతో సంవత్సరము నుండి సన్నిహిత పరిచయం ఎలాగూ ఉంది-యిపుడు నీకు దూరము గావడమన్నది కూడా కష్టమయిన విషయమే-ఈ సమస్యనుండి తప్పించుకోవాలంటే మన మిద్దరము ఎక్కడికైనా పారిపోవాలి...యింతకన్న ఈ సమయములో మరి గత్యంతరము లేదు-ఏమంటావ్-''

,,అంతకన్న అదృష్టమా ప్రమీళ-నా ముందునుండి పారిపోయి ఎవరి బాహువుల్లోనో పడిపోతావన్న బాధ పడే నాకు ఎంతటి తియ్యటి మాటలు వినిపించేవు-తప్పకుండా ఆపనేదో ఈరాత్రే చేద్దాము...'' అన్నాడు రామారావు ఆమె కళ్లలోకి ఆశగా చూస్తు-

రామయ్య పంతులుగారమ్మాయి ప్రమీళ-పొరుగింటి నాయుళ్లబ్బాయి రామారావుతో పోవాలని నిశ్చయించుకుంది. అనుకున్నట్లు ఆ రాత్రికి రాత్రే రహస్యంగా పిట్టలు ఎగిరిపోయేయి.

* * *

,,ఏమండీ-మన అమ్మాయి కాకినాడలో యుండటండి-మొన్న మాతమ్ముడు కోర్టుపనిమీద వెళ్తే అక్కడ కనబడిందట-ఏదో మీరు...'' అంటు సీతమ్మ యింకా ఏదో మెల్లగా చెప్పబోతుంది-

,,కాకినాడలోనో... కాటిలోనే...ఎక్కడో చావనీ దష్టముండను...వంశ గౌరవాన్ని మండపెట్టింది పాపిష్టిముండ...'' అన్నాడు రామయ్య కోపంగా-

,,ఏదో చిన్నపిల్ల... తెలిసో తెలియకో చేసింది-మన పిల్లలుచేసే తప్పులను మనము క్షమించకపోతే యింకెవరు క్షమిస్తారు చెప్పండి...ఏదో మీరు వెళ్లి దాన్ని మందలించి తీసుకువస్తే బాగుంటుంది...''

,,తెలిసి చేసిందో... తెలియక చేసిందో...చేసిన పని ఎంత ఘోరమైనదో మరి-యిప్పటికే నా పరువు తగలబడింది-యిక దాన్ని తెచ్చి యింట్లో పెట్టుకుంటే యింకా ఉందా...ఆ ముండను అక్కడే చావనీ...''

,,బాగుందండీ-మీ పట్టుదల మీరూనూ...మన పిల్లలదగ్గర యిలా పట్టుదలలు ధర్మాలు పట్టుకూర్చుంటే ఎలా అవుతుందండి...?''

,,చాల్లే నీ సలహాలు...యిప్పటికే లోకాన్ని చూడ

**For FIRE, MOTOR, MARINE, ACCIDENT, FIDELITY GUARANTEE & EMPLOYERS LIABILITY INSURANCES**

★ CONSULT ★

**United India Fire & General Insurance Co., Ltd.,**

UNITED INDIA LIFE BUILDING,

**ESPLANADE :: MADRAS.**

***BRANCHES*:—Throughout India & Far East.**

లేక పోతున్నానా-యిక దాన్ని తెచ్చి యింట్లో పెట్టుకుంటే నల్గురిలో వేలెత్తి చూపించుకోవాలి మరి ..''

,,బాగుందండి వరుస-లోకములో అక్కడికి మనం ఒక్కరిమేనా...? మునసబుగారి వెధవ కూతురు పాలేరుతో పారిపోలేదా...? సిద్ధాంతిగారి అమ్మాయి తుట్టు పని సాహెబుతో తిరుగలేదా...యిక అందరు వారు వదిలేసేరా...తిరిగి యింటిక్కి తెచ్చుకో లేదా...? యిలాంటివి వందల వేలు యున్నాయి లోకములో... అక్కడకు మనకేనా వచ్చింది ఈ న్యాయాలును ధర్మాలునూ...'' అంటు సీతమ్మ ఏడుస్తు అంది-

భార్య యేడువు చూచేసరిక్కి కొద్దిగా మెత్తబడ్డాడు రామయ్య పంతులు. ఆ రాత్రి బండికే కాకినాడకు బయలుదేరేడు. భోగట్టామీద కూతురు జాడ తెలిసికొని...రెండు మందలింపులతో కొత్త కూతురును యింటికి తీసుకొచ్చేశు రామయ్య పంతులు...

* * *

మర్నాడు వీరన్నతో గడ్డాన్ని గీయించుకుంటున్నాడు రామయ్య పంతులు మళ్లీ...

,,ఏం... బాబు ...రామయ్యగారూ...'' అంటు యేదో అనబోయి మళ్లీ యెందుకో వెనక్కి జంకేడు వీరన్న- ఈమాటు రామయ్య పంతులు లోక విశేషాలు అడుగకముందే తనకు తనే ముందుగా పలకరించేడు మంగలి వీరన్న-

,,ఏంరా వీరన్న-యేవో చెప్పబోయి వెనక్కి తగ్గినట్లుందే...'' అన్నాడు రామయ్య పంతులు-

,,అబ్బే...యేమీ లేదండి...ఈ మధ్య మన అమ్మాయిగారేదో... రామమందిరంకాడ యెవరో అనుకుంటుంటే అలకించేను...అయినా నేను నమ్మలేదు సుమండీ-'' అన్నాడు జంకుతూ వీరన్న-

,,యేదో చిన్నపిల్ల... తెలియక చేస్తే ఈ వెధవలంతా కుక్కల్లా యెందుకు అరవాలంట-? మునసబుగారి కూతురు పాలేరుపోతే తిర్గి తెచ్చుకోలేదా... సిద్ధాంతిగాడి అమ్మాయి తురకోడితో తిర్గుతే తిర్గి పెట్టుకోలేదా...? లోకములో వందలు వేలుండగా ఈ వెధవలంతా నాకూతు మరి మీదే యెందుకు యేడ్వలంట...? అన్నాడు రామయ్య కోపముగా.

,,ఔను...బాబు అదే అనుకోడము...ఈ లోకులు కాకుల్లాంటోరండి...వీళ్లకు అవసరము లేకపోయిన ఊరోళ్ల విషయాలు పట్టుకు యేడుస్తారండి-యిదేనండి ఈ లోకానికి బుద్ధిలేని యెవ్వారం...'' అన్నాడు వీరన్న మెల్లిగా...


## ది ఏషియాటిక్ గవర్నమెంట్ సెక్యూరిటీ లైఫ్ & జనరల్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

రిజష్టర్డు ఆఫీసు : ''పృథ్వీ బిల్డింగ్సు''
కెంపేగౌడారోడ్, బెంగళూరు.

| | |
|---|---|
| చెల్లించిన మూలధనము | రూ. 5 లక్షలు |
| మొత్తం ఆస్తులు | రూ. 85 లక్షలు మించినవి |

జీవిత, అగ్ని, మెరైన్, మోటార్ మొదలగు అన్నివిధములైన ఇన్సూరెన్సు వ్యాపారములు చేయబడును.

సెంట్రల్ ఆఫీసు :

''పృథ్వీ బిల్డింగ్సు''

364-366, నేతాజీరోడ్, మద్రాసు 1.

డివిషనల్ ఆఫీసులు.

నెం. 7, చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా-13

నెం. 8, అగర్వాల్ బిల్డింగ్సు, కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ

టి. బి. రోడ్ : : కోట్టయం.